

# సూర్య

www.suryaa.com

శనివారం,26 జులై 2025

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

8 పేజీలు


# ఎటువంటి ప్రాణ,ఆస్థి నష్టాలు కలగకుండా చర్యలు

- భారీ వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ,ఆస్థి నష్టాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి జిల్లా అధికారులను ఆదేశించారు.వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో జిల్లాలోని పరిస్థితిపై అధికారులను శుక్రవారం మంత్రి పార్థసారథి ఫోన్ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షం కారణంగా ఎటువంటి ప్రాణ,ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా మండల అధికారులు సమన్వాయంతో పనిచేసి ప్రజలకుఎలాంటినష్టం జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రెవెన్యూ,పోలీసు,విద్యుత్,మెడికల్,అగ్రికల్చర్, ఇరిగేషన్,పంచాయతీరాజ్,ఆర్అండ్‌బి అధికారులందరూ అప్రమత్తతో ఉంది సమన్వయంతో పనిచేసి నివారణ చర్యలు నిర్వహించాలన్నారు. భారీ వర్షాల కారణంగా వాగులు, కల్వర్టులు,కాజ్‌వేల వద్ద వరద నీటి ఉధృతి కారణంగా ఎటువంటి ప్రమాదాలు సంభవించ కుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని,త్రాగునీరు సమస్యతలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గంలో ఉద్యానవనాలు,

- తరువాయి 2లో..

# ప.గో.జిల్లా సమగ్రాభివృద్ధికి అందరి సహకారం..

- ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ నాగరాణి





**ఉండి,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా సమగ్ర అభివృద్ధికి అందరి సహకారం అవసరమని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం పెద్ద అమిరం రతన్ టాటా మార్గ్ నుండి యూత్ క్లబ్ రోడ్డు కె.కన్వెన్షన్ వరకు రూ.145 లక్షల రూపాయల వ్యయంతో 1.25 కిలోమీటర్ల పొడవున నిర్మించిన సీసీ,బీటీ రోడ్లను రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి,ఉండి శాసనసభ్యులు రఘు రామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంయుక్తంగా ప్రారంభించారు. రతన్ టాటా మార్గ్ నుండి వివేకానంద సేవాసమితి వరకు 500 మీటర్ల పొడవున సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులు రూ.86లక్షలు, వివేకానంద సేవా సమితి నుండి యూత్ క్లబ్ రోడ్డు కె.కన్వెన్షన్ వరకు 750 మీటర్ల పొడవున బీటీ రోడ్డు నిర్మాణానికి వివేకానంద సేవాసమితి నిధులు రూ.59 లక్షలను ఖర్చు చేయడం జరిగింది. అనంతరం వివేకానంద సేవా సమితి భవనం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి

- తరువాయి 2లో..

# పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలి

- ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్లతో విసిలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సమాజంలో ఆర్థికఅసమానతలు తొలగించేందుకు ఉద్దేశించబడిన వినూత్న కార్యక్రమమైన పి-4కార్యక్రమాన్ని మనస్సుపెట్టి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం రాష్ట్రసచివాలయం నుంచి పి-4పై జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జూమ్‌వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏలూరు కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సిపివో వాసుదేవరావు, డిఆర్డిఏ

- తరువాయి 2లో..

# అభివృద్ధికి చిరునామా సిఎం చంద్రబాబు

- సుపరిపాలన తొలి అడుగులో మంత్రి పరూఖ్, ఎమ్మెల్యే చంటి








**ఏలూరు,మేజర్‌న్యూస్:** అభివృద్ధి అంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబే గుర్తొస్తారని రాష్ట్ర న్యాయ ,మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎండి పరూఖ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకుని ఉన్న ప్రతి కార్యకర్తకీ న్యాయం చేసేందుకు కూడా టిడిపి అధినేత చంద్రబాబు ఆలోచన చేస్తూ వస్తున్నారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అమీనాపేటలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రజలు, పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బడేటి చంటి అధ్యక్షతన జరిగింది. మంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలకు ప్రజాప్రతినిధులంతా అందుబాటులో ఉండాలనే ఆకాంక్షతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి

- తరువాయి 2లో..

# మోటారు సైకిళ్ళ సైలెన్సర్లు ధ్వంసం చేసిన పోలీసులు

- శబ్ద కాలుష్యాన్ని అరికట్టడంలో కీలక చర్య : జిల్లా ఎస్‌పి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది స్వాధీనం చేసుకున్న సైలెన్సర్లను ధ్వంసం చేసిన జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్.జిల్లాపోలీస్ అధికారులు.శబ్ద కాలుష్యాన్ని అరికట్టడంలో మరోకీలకచర్యగా ముందుకొచ్చారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ ఆదేశాలపై ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు నేతృత్వంలో ట్రాఫిక్ పోలీసులు ఏలూరు పట్టణంలో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అధికశబ్దంచేస్తున్న ద్విచక్ర వాహనాలను గుర్తించి, వారి సైలెన్సర్లను తొలగించి అక్రమ సైలెన్సర్లను శుక్రవారం

- తరువాయి 2లో..



# విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను మరువరాదు






**– సెయింట్ థెరెసాలో 36వ స్నాతకోత్సవ వేడుకలు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఎంత ఎదిగినప్పటికీ విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను మరువరాదు అన్నారు. ప్రొఫెసర్ కె వి స్వామి. స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో నిర్వహించిన 36వ స్నాతకోత్సవ వేడుకలకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి స్వామి ప్రసంగించారు. మన సంస్కృతిలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదే అన్నారు. పట్టభద్రులైన విద్యార్థులు ఎవరో ఏదో సహాయం చేస్తారని ఎదురు చూడకుండా తమకు తామే సృజనాత్మకతతో ఉద్యోగ వ్యాపారాలు సృష్టించుకోవాలన్నారు. విద్యార్థుల జీవితంలో ఎదురయ్యే సమస్యలను స్నేహితులతోనూ తల్లిదండ్రులతోనూ పంచుకోవాలని సూచించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించినట్లుగా విద్యార్థులు మొదటి విజయం తర్వాత విశ్రాంతి తీసుకో రాదన్నారు. అవిశ్రాంతంగా కష్టపడి విజయాలను సాధించాలన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ మాట్లాడుతూ విద్యార్థినులు ఈ మూడు సంవత్సరాల కాలంలో కళాశాలలో తాము పెంపొందించుకున్న విలువలను, నేర్చుకున్న వివిధ రకాలైన అంశాలను ఆసరాగా చేసుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. తమ కళాశాలలో విద్యా సంవత్సరం పూర్తి చేసిన అనేక మంది విద్యార్థినులు వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు అర్హత సాధించారని తెలియజేశారు. అనేక రంగాలలో ప్రతిభా వంతులైన, వివిధ విభాగాలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు రిజిస్ట్రార్ చేతులమీదుగా బంగారు,వెండి పతకాలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మదర్స్ ఎర్నెస్టిన్ ఫెర్నాండేస్, ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ సునీల రాణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అండ్ పిజి డైరెక్టర్ డాక్టర్ సిస్టర్ సుశీల, ఇంటర్మీడియట్ వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ ఫాతిమా డిగాల్,అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం

**– డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు**



**ఉండి,మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని దృఢ సంకల్పంతో అన్ని గ్రామాల్లో మైక్రో వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం ఉండి మండలం వెలివర్రు గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా27 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్స్ ను ఆయన ప్రారంభించారు. ముందుగా రఘురామ కృష్ణంరాజుకు, యువనేత భరత్‌కు,జుత్తుగ నాగరాజుకు సర్పంచ్ అంజనీదేవి, ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలు తో వేదమంత్రాలు నడుమ ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగించాలంటే ప్రతిరోజు స్వచ్ఛమైన త్రాగునీరు ఎంతో అవసరమని ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఉండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మైక్రో వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుమూరి భరత్, జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుగ నాగరాజు, కొత్తపల్లి నాగరాజు,డీసీ చైర్మన్ తోట పని బాబు,వైస్ చైర్మన్ మంతెన సాయి లచ్చిరాజు, టిడిపి సీనియర్ నాయకులు పోత్తూరి వెంకటేశ్వరరాజు,కల్లేపల్లి సతీష్ రాజు,పేరంటాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గాదిరాజు వెంకటరాజు,ఉప సర్పంచ్ ముదునూరి శ్రీనివాస్ రాజు, ఏడుకొండల రాజు, బిజెపి నాయకులు గాదిరాజు వెంకటేశ్వరరాజు, గ్రామ సర్పంచ్ అంజనీదేవి, జిల్లా కార్యదర్శి జుత్తుగ శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ గురుడుబిల్లి వెంకట సత్యనారాయణ, కరిమెరక శ్రీనివాస్ తదితర నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎటువంటి ప్రాణ,ఆస్థి నష్టాలు కలగకుండా చర్యలు

మొదటిపేజి తరువాయి

తదితర పంట నష్ట వివరాలు పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండామెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయల న్నారు. భారీ వర్షాల కారణంగా చెట్లు కూలి రవాణా సౌకర్యాలకు అంతరాయం కలగకుండా తక్షణమే చెట్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

అనుక్షణం ప్రజలను అప్రమత్తం చేస్తూ,ప్రజలకు అందుబాటులోఉంటూ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి పార్థసారధి ఆదేశించారు.

# పేకాట శిబిరంపై దాడి : ఏడుగురు అరెస్టు

**లింగపాలెం,మేజర్ న్యూస్ :** లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో గ్రామ శివారులలో పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ధర్మాజీ గూడెం ఎస్ఐ వెంకన్న తన సిబ్బందితో దాడి చేశారు. అక్కడ ఏడుగురు పేకాటరాయళ్ళను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.8,200లు నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# అభివృద్ధికి చిరునామా సిఎం చంద్రబాబు

మొదటిపేజి తరువాయి

చెందేందుకు అవసరమైన ఆస్కారాలను, అవకాశాలను మరింత పెంచుకుంటూ ప్రభుత్వాధినేతలు ముందుకెళ్తున్నారన్నారు. ఇదేక్రమంలో సుమారు 20వేల కోట్ల రూపాయల భారీ అంచనాలతో పరిశ్రమల స్థాపనపై కూడా దృష్టిసారించారన్నారు. దీనిద్వారా మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని అభిప్రాయపడిన మంత్రి, ఇందుకు ప్రజాచైతన్యమెంతో అవసరమన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజల మన్ననలు పొందేలా, సుస్థిరపాలనే ధ్యేయంగా పనిచేస్తోన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయానికి తగ్గట్టుగా కార్యకర్తలంతా సమిష్టగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాల్సిన గురుతర బాధ్యతల్ని కార్యకర్తలు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అప్పుడే అనుకున్న సుస్థిరాభివృద్ధి లక్ష్యం నెరవేరుతోందని ఎమ్మెల్యే చంటి అభిప్రాయపడ్డారు. ఇదేసమయంలో వైసిపిపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసుల నుండి బయట పడేందుకు మాత్రమే వైసిపి నేతలు రోడ్లపైకి వస్తున్నారనీ ఆయన విమర్శించారు. అటువంటి వారిని ప్రజలెవ్వరూ మరోసారి నమ్మొద్దని ఎమ్మెల్యే చంటి హితవు పలికారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ గత ఏడాదికాలంగా అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా సిఎం సహాయ నిధి చెక్కులను పలువురికి మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు.తన సొంతనిధులతో ఎమ్మెల్యే బడేటి చంటి ఒక మహిళకు తోపుడు బండిని అందజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మరడాని రంగారావు,ఏపి ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు,పార్టీ పరిశీలకులు మీరా ఏపి మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటి మేయర్ వందనాల దుర్గాభవానీ,నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కో – ఆప్షన్ సభ్యులు ఎస్కెమ్మార్ పెదబాబు,నాయకులు చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, బెల్లపుకొండ కిషోర్, వందనాల శ్రీనివాస్, ఈతకోట శ్రీనివాసరావు, ఆర్నేపల్లి తిరుపతి, టిడిపి సెక్రటరీ రెడ్డి నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ నాయుడు సోము, డివిజన్ ఇంచార్జ్ గుడిపూడి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప.గో.జిల్లా సమగ్రాభివృద్ధికి అందరి సహకారం..

మొదటిపేజి తరువాయి

కట్టుబడి ఉన్నానని,త్రాగు, సాగునీటి వనరులను కలుషితం చేస్తే ఉపేక్షించేది లేదన్నారు.అభివృద్ధిలో భాగంగా కొన్ని ఆక్రమణలను తొలగించాల్సి వచ్చిందని తాత్కాలికంగా ఇబ్బందిగా ఉన్న,భవిష్యత్ ప్రయోజనాలుదృష్ట్యా కొన్ని నిర్ణయాలు తప్పవన్నారు. నియోజకవర్గంలో ఏ అభివృద్ధి జరిగినా ప్రజల కొరకు ప్రజలే చేసుకుంటున్న అభివృద్ధిగా అభివర్ణించారు. రైతులు కాలువలను బాగు చేసు కోవడం ఏంటని కొందరు ఆక్షేపిస్తున్నారని, పంట కాలువలను రైతులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బాగు చేసుకోవడంలో తప్పేంటని ప్రశ్నించారు. ఈ సంవత్సరం మంచి దిగుబడులు కూడా వచ్చాయన్నా రు. ప్రతి ఊరిలో స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తానని, ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణ కూడా శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.త్వరలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివేకానంద సేవాసమితి అధ్యక్షులు శివ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలి

మొదటిపేజి తరువాయి

పిడి ఆర్.విజయరాజు, సమగ్రశిక్షా ఎపిసి పంకజ్‌కుమార్,పశు సంవర్ధకశాఖ జెడి గోవింద రాజులు, జిల్లా ఉధ్యానశాఖ అధికారి ఎస్.రామ్మోహన్, మత్స్యశాఖ జెడి నర్సయ్య,జెడ్పి డిప్యూటి సిఇఓ భీమేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు. తొలుత పి–4 లోగోను ఆవిష్కరిస్తూ ఐయాం మార్గదర్శి క్యాప్షన్ తో లోగోతో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుప్పంలో 250 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించగా, ఐయాం మార్గదర్శి బ్యాడ్జిని ముఖ్యమంత్రికి అధికారులు అందించారు. అనంతరం రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసిరావాలని ఆకాంక్షిం చారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్నారు. పి–4 కార్యక్రమం ప్రజా ఉధ్యమంలా సాగుతుందన్నారు. తెలుగు ప్రజలను ఎక్కడున్నా కార్యక్రమంలో మమేకంచేయాలన్నారు. కార్పోరేట్ సంస్థలు కలిసివచ్చేలా చూసే బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. స్థానిక ఎన్.ఆర్.ఐలు, పారిశ్రామిక వేత్తలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్నారు. బంగారు కుటుంబాల ప్రాధాన్యతలపై ఆగస్టు 10 నాటికి సర్వే పూర్తిచేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పి–4 అమల్లో బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు అనుసంధానించాలన్నారు. నీడ్ బేస్ లు ప్రాథమిక సర్వే పక్కాగా పూర్తిచేయలాన్నారు. బంగారు కుటుంబాల దత్తత, మార్గదర్శకుల ఎంపిక, నమోదు క్షేత్రస్థాయిలో వేగవంతంగా పూర్తిచేసి ఖచ్చితంగా ఆన్ లైన్లో నమోదు చేయాలన్నారు.

## మోటారు సైకిళ్ళ సైలెన్సర్లు ధ్వంసం చేసిన పోలీసులు

మొదటిపేజి తరువాయి

ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వృద్ధులు గుండె జబ్బులు కలిగినటు వంటి వారు ఇతర జబ్బులు కలిగినటువంటి వారు శబ్ద కాలుష్యం పెను ముప్పుగా మారిందని, దీనిని కలిగించే మారప్పుపడి సైలెన్సర్లను వాడుతున్న వాహనదారుల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహన దారులు వాహన తయారీ కంపెనీ సూచించిన ఒరిజినల్ సైలెన్సర్లు మాత్రమే ఉపయోగించాల్సిందిగా సూచించారు. ద్విచక్ర వాహనాల నెంబర్ ప్లేట్ పై ఆన్–అథరైజ్డ్ స్టికర్లు, నెంబర్ ప్లేట్లు ఉంచడం చట్టప్రకారం చర్యలు తీసుకోవటం అని తెలియజేశారు. హెల్మెట్ ధరించడం వాహనదారుల ప్రాణాలను కాపాడే ప్రాథమిక భద్రతా చర్యగా పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారు కేవలం తమకే కాకుండా,ఎదుటి వారి ప్రాణాలకు కూడా హానికరం అనే విషయాన్ని ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.మైనర్లు ద్విచక్ర వాహనాలను నడిపితే వారిపై చట్టపరకారం చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎం సూర్యచంద్రరావు , ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు,ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్,త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా,డి సి ఆర్ బి ఎస్ ఐ రాజా రెడ్డి ,ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో రూ 65 వేలు తల్లికి వందనం

### ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 15వ వార్డుకు చెందిన సర్కార్, జాఫర్ అన్నదమ్ముల కుటుంబంలోని ఐదుగురు పిల్లలకు తల్లికి వందనం పథకం ద్వారా రూ 65వేలు బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ తెలిపారు. శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు” లో నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజుతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ ఏడాది పాలనలో గత ప్రభుత్వం కంటే ప్రజలకు ఎక్కువ సేవ చేస్తున్నామని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వసతులు కల్పిస్తున్నామని అన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రతిపక్ష వైసిపి ఎద్దేవా చేసిందని విమర్శించారు. ప్రజలకు మంచి చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కొనసాగుతుందని షరీఫ్ అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు, పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పిల్లల విద్యా ప్రోత్సాహం, ఆరోగ్యం, పింఛన్లు, ఇళ్ల నిర్మాణం వంటి అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ మాజీ ఏఎంసి చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, శంకు భాస్కర్ నాయుడు,డా.శిరిగినిడి రాజ్యలక్ష్మి,గుడాల సునీత, బొర్రా చిన్నాయమ్మ,పెండ్రా శ్రీనువాస్, దొంగ పద్మారావు,షేక్ హుస్సేన్,ఇందురి వీరస్వామి, బల్లా సాయి మోహన్, నాగిడి రాంబాబు,మావూరి ఆనంద్, తాడివాడ రమేష్, గుడాల రామకృష్ణ, జెట్ల నాగేశ్వరరావు, మల్లాడి మూర్తి, కొప్పాడి సత్యనారాయణ, దేశెట్టి సత్యన్నారాయణ, నాట్ర నరేష్, గల్లా బాబ్జీ, పెమ్మడి కృష్ణ రాఘవేంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక గుట్టలను సీజ్ చేయాలి



**ఆచంట, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో ఇసుక మాఫియా డాన్ గణపతినీడి రాంబాబు అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక గుట్టలను తక్షణమే సీజ్ చేయాలని నియోజకవర్గ సర్పంచ్‌లు సుంకర సీతారామ్ ఇళ్ల లక్ష్మి చంద్రిక, జక్కంశెట్టి శ్రీ రామ్, కోట సరోజినీ వెంకటశ్వర రావు,గణేషుల శేషవేణి సుబ్బారావు,గుబ్బల ఉషారాణి వీరా బ్రాహ్మం డిమాండ్ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ట్రిబ్యునల్ పరిధిలో 50 కిలోమీటర్లు వరకు ఇసుక తీయకూడదు, అయినా ఎ విధమైన అనుమతులు లేకుండానే 100 ల యంత్రాలతో వేల సంఖ్యలో లారీలతో అక్రమంగా ఇసుక తరలించుకుపోయారని ఆరోపించారు, నియోజకవర్గంలో ఖాళీ ప్రదేశాలు ఎక్కడ ఉన్న అక్రమంగా ఇసుక గుట్టలు నిల్వ చేశారని అన్నారు,ఉచితంగా ఇసుక అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నా, గణపతినీడి రాంబాబు లాంటి ఇసుక మాఫియా డాన్ లు చెలరేగిపోతున్నారని విమర్శించారు, అక్రమంగా ఇసుక గుట్టలను పెట్టిన గణపతినీడి రాంబాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారుకొడమంచిలి, సిద్ధాంతం లో ప్రభుత్వ ఇసుక స్టాక్ పాయింట్ లో అనుమతులులేని కోడేరు, కరుగోరుమెల్లి, భీమలాపురం, నడిపూడి, సిద్ధాంతం ర్యాంపు లలో ఇసుకను అక్రమంగా తరలించి స్టాక్ పాయింట్ లలో నిల్వ చేశారని తెలిపారు,అనంతరం డిటి సోమేశ్వరరావు కు వినతిపత్రం అందించారు,గెద్దాడ ఏకలవ్య, మెడిచర్ల పండు, గొట్టుముక్కల సునీల్ వర్మ, ఇళ్ల శ్రీనివాస్, పెచ్చెట్టి సత్యనారాయణ, కుక్కల కిరణ్, బొరుసు రాంబాబు, కోట గిరిధర్, షేక్ ఖాసీం కేతా తాతారావు, నక్కా ప్రేమ్ కుమార్, గంటి బాబురావు,నక్కామహేష్ చదలవాడ ముత్యాలరావు, ప్రసాద్,తదితరులు పాల్గున్నారు.

# మమతా హాస్పిటల్స్ సేవలు అభినందనీయం





**శాసనసభ్యులు చిర్రి బాలరాజు వెల్లడి**

**వైద్య శిబిరం ఏర్పాటు చేసిన అంబేద్కర్ యూత్ సభ్యులకు అభినందనలు**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:**అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం మమతా హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం, హెూప్స్ మినిస్ట్రీస్ వారిచే మహిళలకు కుట్టు మిషన్లను రాయితీపై అందించడం అభినందనీయమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కొనియాడారు. శుక్రవారం జీలుగుమిల్లిలోని గడ్డమణుగు రవికుమార్ వ్యవసాయ క్షేత్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం మమత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వైద్యులతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బాలరాజు మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో మమత హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. జీలుగుమిల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు చేసేందుకు కృషిచేసిన అంబేద్కర్ యూత్ సభ్యులను ఆయన అభినందించారు.సబ్సిడీపై కుట్టు మిషన్ల పంపిణీ: హెూప్స్ మినిస్ట్రీస్ చైర్ పర్సన్ గడ్డం సామ్యూల్ జాషువా మహిళలకు రాయితీపై కుట్టు మిషన్లు అందజేయడంపై శాసనసభ్యులు బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్న హెూప్స్ మినిస్ట్రీస్ సేవలు అభినందనీయమని కొనియాడారు. అంతేకాకుండా తాగునీటి విద్యుత్ మోటార్ సౌకర్యం లేని గ్రామాలకు హెూప్స్ మినిస్ట్రీస్ విద్యుత్ మోటార్ సౌకర్యం కల్పిస్తు దాహార్తిని తీరుస్తున్నట్లు గుర్తు చేశారు. మహిళలు స్వయం ఉపాధిపొంది ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. అనంతరం మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ముందుగా గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ తో కలిసి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ధారా మనోజ్, యూత్ లీడర్. తలారి సతీష్, గ్రామ పెద్ద బొంతు వెంకటేశ్వరరావు సభ్యులు చేబత్తిన అరుణ్ కుమార్ మానుకొండ మాధవ్ గడ్డం జనార్ధన్ మర్రి రాజేష్, బొంతు రామకృష్ణ, గారపాటి శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు చాట్రాతి ప్రసాద్, కొండపల్లి దుర్గాప్రసాద్, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, నాయకులు, గుడెల్లి లక్ష్మీనారాయణ, చిర్రి శ్రీనివాస్, పద్దం వెంకటకృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి - సిఐ దుర్గాప్రసాద్



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :**విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని రూరల్ సీఐ జి. దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొప్పరు జడ్పి హైస్కూల్లో విద్యార్థులకు వాలీబాల్ పోల్స్, వాలీబాల్ కిట్టు ను ఆయన రూరల్ ఎస్సై టి. వెంకట సురేష్ తో కలిసి స్కూల్ హెచ్ ఎం ఎస్. తాతయ్యకు అందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుంచి భవిష్యత్తుపై ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు దాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఆటలో రాణించిన క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు వివిధ క్రీడాలపై పట్టు సాధించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ సదుపాయం కూడా ఉంటుందని తెలియజేశారు. టీవీ,సెల్ ఫోన్లకు దూరంగా ఉండి తల్లిదండ్రుల ఆశయాలు అనుగుణము గా విద్యార్థులు చదువుకోవాలని సిఐ అన్నారు.

## పెనుమంట్ర శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో కూరగాయలతో శాఖాంబర అలంకారణ



పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :పెనుమంట్ర గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ఆషాడ మాసంలో నిర్వహించే శాకాంబర అలంకరణ పూజా కార్యక్రమాలు ఆషాడ మాసం చివరి రోజు గురువారం సాయంత్రం శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో స్వామివారికి విశేష అభిషేకములు, కూరగాయలతో శాఖాంబర అలంకార పూజా కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు రాధా దేవిదంపతులు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు, లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ సభ్యులు భూపతిరాజు రవీంద్ర రాజు, నల్లమిల్లి గోపిరెడ్డి, తుంపూడి విజయ్ కుమార్, వీర వెంకటరెడ్డి, అరటి కట్ల సత్యనారాయణ, ఐటిఐ రాంబాబు, రాము, రంగరాజు, నాగిరెడ్డి, చంటి, తుంపూడి గోపి, కోటి, మధు, శీను పాల్గొన్నారు.

## ఆక్వా రైతులు తస్మాత్ జాగ్రత్త వహించాలి

**క్షీరా రామ ఆక్వా రైతుల సంఘం అధ్యక్షులు భగవాన్ రాజు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఆక్వా రైతులను బురిడీ కొట్టిస్తున్న దళారీ వ్యవస్థ, గ్రేడర్లు, బ్రోకర్లు ఎలక్ట్రానిక్ కాటాలలో తూకాలలో మోసాలకు పాల్పడు తున్నారని , దీనిని ప్రతి ఒక్క ఆక్వా రైతు గమనించాలని జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు కోరారు, రైతు సొంత కాటా కలిగి ఉన్న గ్రేడర్లు మాయమాటలతో కాటాలో ఉన్న ఎలక్ట్రానిక్ అంకెలను లీటర్లలోకి మార్చి కేజీకి 80 గ్రాములు అదనంగా దోచుకుంటున్నారని, దీనివల్ల రైతు తీవ్ర నష్టాలు పాలు అవుతున్నారని, కాటాకు ఉండే ఐదు వైర్లలో నాలుగు బటన్లో కలిగి ఉంటాయని, మధ్య వైరు ప్రధానమైనదని మిగిలిన వైర్లు రైతు గమనించి కత్తిరించాలని, ఇటీవల మోసం చేసే గ్రేడర్లపై పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్లు నమోదు చేయడం జరిగిందని, రైతు పట్టుబడి పట్టే సమయంలో కాటా వద్ద ఉండి ఎప్పటికప్పుడు చూసుకోవాలని, రెప్పపాటులో మోసాలకు పాల్పడే వారిని గమనించాలని గాంధీ రాజు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో బోనం చినబాబు, పెన్మత్స సత్యనారాయణ రాజు, మేడిది జ్ఞానరాజు, అంగర వరప్రసాద్ , మేక ఫణేంద్ర ప్రసాద్, దాట్ల సోమరాజు,

# జిల్లాలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసిరావాలి..







**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం:** శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీరో పావర్టీ పీ4పై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ భీమవరం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించి తాను కూడా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగాస్వాములు అవుతారని చెప్పారు. అందరిలో చైతన్యం నింపేలా మరింత మంది సంపన్నులు మార్గదర్శులుగా ముందుకు వచ్చేలా తన నిర్ణయం దోహద పడుతుందని అన్నారు.0 పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను అన్ని చోట్లా అమలు చేసి చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని నిర్దేశించారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు. అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలని నిర్దేశించారు. పీ4 కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు రాష్ట్రస్థాయిలో దాతలు ముందుకు వస్తే వారిచ్చే నిధుల కోసం కామన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా బంగారు కుటుంబాలకు సాయం అందించవచ్చని సీఎం స్పష్టం చేశారు.

మార్గదర్శులుగా 57,503 మంది నమోదు ..ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునేలా చూడాలని మరోసారి అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని, విశాఖపట్నం జిల్లా ఈ విషయంలో చివరిన ఉందని వెల్లడించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్ ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తొలుత I Am A Maragadarsi క్యాప్షన్‌తో పీ4 లోగోను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ మార్గదర్శకుల రిజిస్ట్రేషన్ ను వేగవంతం చేయాలన్నారు. పిఫోర్ అమల్లో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. సెక్టార్లవారిగా సమావేశాలను ఏర్పాటు చేసి మార్గదర్శకులు ముందుకొచ్చేందుకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, సిపిఓ కె.శ్రీనివాసరావు, డ్వామా పిడి డాక్టర్ కేసిహెచ్ అప్పారావు, డిఆర్‌డిఎ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# మార్టేరు పోలేరమ్మను పండ్లతో ప్రత్యేక అలంకరణ



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**మార్టేరు పోలేరమ్మ తల్లిని పండ్లతో అలంకరణ శ్రావణమాసం మొదటి శుక్రవారం మార్టేరు పోలేరమ్మ ను పండ్లతో ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు తెల్లవారుజాము నుండి అభిషేకాలు పూజలు చేయించుకున్నారు. పోలేరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రావణమాసం ఐదు శుక్రవార%శీ%లు ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ దర్శనం ఇస్తారని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకోవాలని తెలిపారు. రేపు వచ్చే ఆగస్టు 8 శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పోలేరమ్మ తల్లిని ప్రత్యేకంగా గాజులు అలంకరణలో దర్శనం ఇస్తారని కమిటీ తెలిపింది.

భక్తులు ఎవరైనా గాజులు ఇవ్వదలచినట్లయితే గుడిలో సంప్రదించగలరు. పోలేరమ్మ కమిటీ సభ్యులు ఈ అలంకరణ ఏర్పాట్లు దగ్గరుండి చూసుకుంటున్నారు. శ్రావణమాసం సందర్భంగా మార్టేరు శివరావుపేట కనకదుర్గమ్మ గాజుల అలంకరణలో దర్శనం ఇచ్చారు. తెల్లవారుజాము నుండి పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకొన్నారు.

# రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాలి...

**డిటి మహేష్**



**నరసాపురం,మేజర్‌న్యూస్:** మండల రెవెన్యూ ఆఫీసులో సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారు ఎం మహేష్ అధ్యక్షతన రేషన్ డీలర్ల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఇటీవలరాష్ట్ర రేషన్ డీలర్ల సమైక్య అధ్యక్షులు దివి లీలామధరావు అధ్యక్షతన విజయవాడ మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియంలో జరిగిన రాష్ట్ర సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అధికారి వీర వెంకట సత్యనారాయణ,కార్యదర్శిగా కనగళ్ల బాబు,సంయుక్త కార్యదర్శిగా ఐదవ సారి ఎన్నికైనసమయ మంతుల సర్వేశ్వరరావులను సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ఎం మహేష్ రేషన్ డీలర్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిటి మహేష్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రజలకు సరుకులు అందించడంలో నిబంధనలను అమలు చేయాలని, రాష్ట్ర జిల్లా ఉన్నతాధికారుల నిర్దేశించిన విధంగా వికలాంగులు, వృద్ధులకు ఇంటి దగ్గరే బియ్యం నిత్యవసరాలు అందించాలన్నారు. పట్టణంలోనూ, మండలంలోను ఈ విధానం అమలు జరిగేలాగా సంఘం నాయకులు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పొనమండ యుగంధర్, జల్లూరి శ్రీనివాస్, సిరిగినిడి మురళి, తటవర్తి మాణిక్యాలరావు, బొమ్మన సత్యనారాయణ,గోరెంట్ల దీనమసీన్, వస్తాది సురేష్, ముద్దాల రమణ, జానతాతాజీ,జగదీష్, రామకృష్ణ,పెరుమాళళ దుర్గాప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై వ్యాసరచన, క్విజ్ పోటీలు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, నందు ఆంధ్రప్రదేశ్ కళాశాల కమిషనరేట్ వారి ఉత్తర్వుల మేరకు సమాచార హక్కు చట్టం ఏర్పడి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, క్విజ్ పోటీలు జరిగాయి. అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టిరాజరాజేశ్వరి అధ్యక్షతన సమాచార హక్కు చట్టం- 2005 పై వ్యాసరచన, వక్తృత్వం, చర్చ (డిబేట్) క్విజ్ పోటీలను 23 నుండి 25వ తేదీ వరకు నిర్వహించడం జరిగింది. సమాచారం హక్కు చట్టం పై నిర్వహించిన వివిధ పోటీలలో విద్యార్థినీ,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ ,అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ ఉషా రాణి ,తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామి, అధ్యాపకులు డాక్టర్ వి విజయలక్ష్మి, బి రామలక్ష్మి,వి శిరీష,కె పార్థసారథి, యం శిరీష ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ పాలెంలో గోగులమ్మ అమ్మవారికి కుంకుమ పూజలు





**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :**శ్రావణమాసం మొదటి రోజు శుక్రవారం కావడం వల్ల లక్ష్మీదేవికి కుంకుమ పూజలు, ఇతర ఆచారాలు చాలా పవిత్రంగా నిర్వహిస్తారు. శుక్రవారం లక్ష్మీదేవికి ప్రీతికరమైన రోజు కావడంతో, ఈ రోజున కుంకుమ పూజలు,గాజులు,పసుపు, కుంకుమ, పళ్ళు, తీపి పదార్థాలు మొదలైన వాటిని సమర్పించడం సంప్రదాయంగా ఉంది. ఈ పూజలు సౌభాగ్యం,సంపద, కుటుంబ క్షేమాన్ని కోరుకుంటూ జరుపుకుంటారు. మండలంలోనియ ర్రం శెట్టి వారి పాలెం గ్రామంలో శ్రీ గోగులమ్మ అమ్మవారి ఆలయంలో మహిళలు విశేషంగా కుంకుమ పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు సమర్పించారు. గ్రామ సర్పంచ్ యర్రం శెట్టి నాగ ముత్యమాంబ, ఎంపిటిసి ఆకన శ్రీదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంప్రదాయం దక్షిణ భారతదే శంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో విశేషంగా ఆచరిస్తారు.

## ప్రతిభా విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు





**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి మండలం వడాలి గ్రామానికి చెందిన అనగాని పెద వెంకటేశ్వరరావు భార్య లీలావతి జ్ఞాపకార్థం 2024-25 పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. వడాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్షా ఫలితాల్లో స్కూల్లో మొదట స్థానం సాధించిన వై ఉషశ్వినికి రూ 2500 , ద్వితీయ స్థానం సాధించిన ఏ స్నేహలతకు రూ2500 , 500 పైబడి మార్కులు సాధించిన విద్యార్థులు జి కృపాశాంతి , ఏఎన్ఎస్‌వి మణికర , ఎన్ డి జె వి సుబ్రహ్మణ్యంలకు 1500 చొప్పున తెలుగు మీడియంలో వివిఎన్ దుర్గ , ఎంవిఎన్ఎస్ ప్రసాద్ లకు రూ 1000 చొప్పున నగదును కైకలూరు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ,పాఠశాల హెచ్‌ఎం వి ప్రభుదాస్ చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనగానిదుర్గాప్రసాద్ , పిఎసిఎస్ అధ్యక్షులు అనగాని గంగాధరరావు , ఎస్ఎంసి చైర్మన్ గుర్రపు సుబ్రహ్మణ్యం , సభ్యులు పరశురామయ్య , ఉపాధ్యాయులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి మజిలీకి అన్నీ అవస్థలే !





– శృంగవృక్షం దళితుల శ్మశాన దుస్థితి పట్టించుకోరా ?

పాలకోడేరు,మేజర్ న్యూస్: శృంగవృక్షం గ్రామంలోని దళితుల శ్మశాన వాటిక నాలుగు దశాబ్దాలు కాలంగా నిర్లక్ష్యానికి గురయ్యింది. ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా పట్టించుకున్న నాధుడే లేరు. శృంగవృక్షం నుంచి కమతాలపల్లి వెళ్ళే ముత్యంకాలువ ను ఆనుకుని ఉన్న దళితుల స్మశానానికి వెళ్ళే రహదారి అస్తవ్యస్తంగా తయారైంది.పెద్ద పెద్ద గుంతలు పడి వాహనం వెళ్లేందుకు కాదు కనీసం నడచి వెళ్లేందుకు కూడా లేని దుస్థితిలో ఉంది.దాంతో శవాలను మోసుకు వెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారు.నీచావు మా చావు కొచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం సుపరిపాలన కార్యక్రమంలో అయినా కూటమి ప్రభుత్వం గుర్తించి రహదారి ని పునర్నిర్మించాలని మొగల్లు గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృందం మంగళవారం పర్యటించడం జరిగినది ఈ సందర్భంగా గ్రామంలోని ఆలయాలు, స్కూల్స్,ప్రభుత్వ కార్యాల యాల్లో పారిశుద్ధ్య పరిస్థితి, మురుగునీరు పారుదల , పచ్చదనం తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం కేంద్ర బృందం జిల్లా టీమ్ లీడర్ ఎం మధుమతి గ్రామంలో వ్యక్తిగత గృహాలను ర్యాండంగా పరిశీలించారు.

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉన్నది లేనిది,ఆ ఇంటి పరిసరాలు, ఇంటి ఆవరణలో ఏమైనా కూరగాయలు పండ్లు పెంచుతున్నారా లేదా అనే అంశాలను కేంద్ర సర్వర్‌తో డైరెక్ట్‌గా సర్వే చేయడం జరిగింది. వాటితోపాటు గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద చేస్తున్న చెత్త విడదీయడం, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ బృంద సభ్యులు జి రవి కిరణ్, ఎంపీడీవో వి.రెడ్డియ్య ,డిప్యూటీ ఎంపీడీవో యమ్ వి ఎస్ రాంప్రసాద్,పంచాయితీ కార్యదర్శి కె సుజాత మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ఒక చెట్టు - సబ్ ఇన్స్పెక్టర్ జయలక్ష్మి




నర్సాపురం,మేజర్‌న్యూస్ :స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల జాతీయ సేవా పథకం, నెహ్రూ యువ కేంద్ర యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అమ్మ కోసం ఒక చెట్టు అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సబ్ ఇనస్పెక్టర్ జయ లక్ష్మీ విచ్చేసి, ' పర్యావరణ పరిరక్షణకు మనందరం కృషి చేయాలని, రానున్న రోజుల్లో ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛా ఆరోగ్య వాయువులను పీల్చుకోవాలంటే అందరూ మొక్కలను నాటి,వాటిని జాగ్రత్తగా చూసుకోవాలని, అదీ కూడా మీ తల్లి పేరుపై నాటినట్లయితే దానిని జాగ్రత్తగా పెంచుతారని అన్నారు. పర్యావరణానికి మన వంతు సాయం చేసిన వారవుతారని, కాబట్టి ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని, మీ పరిసర ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం మీ బాధ్యత అని చెబుతూ, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, లేకపోతే మీరు చాలా సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని, ఇంట్లో తల్లిదండ్రులకు కూడా ఇబ్బందులు పడతారని అన్నారు.

బాధ్యతాయుతంగా ఉంటే అంతా సామరస్యంగా ఉంటుందని' అన్నారు. పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనక రావు, డీన్ ఆచార్య గంధం శ్రీ రామకృష్ణ, హెచ్ ఆర్ డి డైరెక్టర్ డా చినమిల్లి శ్రీనివాస్, జాతీయ సేవా పథకం యూనిట్ ఆఫీసర్స్ చింతా సోమేశ్వరి, సాధె యాకోబు, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ ఓసూరి కుసుమ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలి







**నోట్ బుక్స్ పంపిణీ చేసిన ట్రేస్ ఇండియా చైర్మన్ దిడ్ల యాంజిలో**

ఏలూరు,మేజర్‌న్యూస్: ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ, టుగెదర్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ, ఏలూరు స్మార్ట్ సిటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కోటదిబ్బ నందు పేదవిద్యార్థిని విద్యార్థులకు 200 మందికి ఉచిత నోట్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ దిడ్ల యాంజిలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదివే పేద విద్యార్థులకు తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం ఉచిత నోట్ పుస్తకాలు అందిస్తున్నామని, అదేవిధంగా ప్రభుత్వ కాలేజీల్లో చదివే కాలేజీ విద్యార్థులకు కూడా ఉచిత నోట్ బుక్స్ అందజేస్తున్నామని వివరించారు.

కాలేజీ విద్యార్థులు అందరూ ఒక గోల్ నిర్ణయించుకుని ఆగోల్ రిచ్ అవటానికి ప్రయత్నించాలని, కష్టపడి చదివితే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదని, మేము కూడా కష్టపడి ఇష్టపడి చదివిన కారణంగా ప్రస్తుతం ఈ స్థితిలో ఉన్నామని పేర్కొన్నారు. కాబట్టి సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత విలువలతో విద్యనభ్యసించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.గిరిబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలు,పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాల నుండి ఉచిత నోట్ బుక్స్ దిడ్ల యాంజిలో అందిస్తున్నారని, స్వచ్ఛంద సంస్థలు దాతల సహకారం ద్వారా కాలేజీని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు.

స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.జే. స్టీవెన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కాలేజీలలో చదివే విద్యార్థులకు ఆల్ రౌండ్ డెవలప్మెంట్ ఉంటుందని, మానసికంగా దేనినైనా తట్టుకోగల ధైర్యం ఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు,ఏరియల్ స్మార్ట్ సిటీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు షేక్ ముస్తఫా అలీ,లయ న్స్ క్లబ్ గెట్ అధ్యక్షులు, సిపిడిసి మెంబర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఎల్. వెంకటేశ్వరరావు , ఏలూరు స్మార్ట్ సిటీ లైన్స్ క్లబ్ ఫౌండర్ సురేష్, కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ లెక్చరర్స్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నానో ఎరువుల ప్రోత్సాహంపై అవగాహన



**కొయ్యలగూడెం రూరల్, మేజర్‌న్యూస్:**రైతులు రసాయనక ఎరువులు బదులు నానో ఎరువులను ప్రోత్సహించడం వల్ల పంట ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందని అన్నారు .ఈ సందర్భంగా కోయిలగూడెం మండలం సరిపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన, పొలం పిలుస్తుంది– నానో ఎరువుల ప్రోత్సాహకం, పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయ అగ్రికల్చర్ అధికారి పోసి రావు నిర్వహించారు. రైతులు బయో పెర్టిలైజర్ ,పాస్పో బ్యాక్టీరియా ,వంటి జీవన ఎరువులను వాడటం వల్ల పంటలకు నాణ్యత గల ఎరువులు అందుతాయని, దిగుబడి ఎక్కువగా వస్తుందని రసాయనకే ఎరువులు బదులు నానో యూరియా, నానో డీఏపీ, వాడటం వల్ల పంటలకు బలం చేకూరి దిగుబడి నాణ్యత గిట్టుబాటు ధర పెరుగుతుందని రైతుకు లాభదాయకంగా ఉంటుందని తెలియజేశారు. ప్రతి ఒక్క రైతు పంటలకు బీమా పాలసీ చేయించుకోవాలని వరి పంటకు 850 మరియు పెసలు 300 రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నాయని తద్వారా అకాల వర్షాలతో పంటలు నష్టపోతే రైతులకు ప్రభుత్వం చేయూత అందిస్తుందని అన్నారు.ఈనెల 31వ తారీకు వరకు అవకాశం ఉన్నదని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడేపల్లి గోపి గ్రామ రెవెన్యూ అధికారి అడపా రాంబాబు, వ్యవసాయ సహాయకులు ,రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో కాకిలేటి జన్మదిన వేడుక

**నరసాపురం, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ మాలల ఐక్య వేదిక అధ్యక్షులు, వైసీపీ జిల్లా ఎస్సి సెల్ నేత ప్రధాన కార్యదర్శి కాకిలేటి ఆనంద్ కుమార్ (మధు)పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సాలువతో ఘనంగా సత్కారించి,కేక్ కట్ చేయించారు. అనంతరం భారత రత్న,భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి,డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటాన్ని దళిత నాయకులు బహుకరించారు.ఈ కార్యక్రమంలో వర్దనపుసుధాకర్,పిల్లినవరత్నం, వర్దనపు విజయ్, కాటం ఫణి వర్ధన్(చంటి) పిట్టా రామారావు,దుండి శ్రీనివాస్, మురలా స్వామి,గోరింకల వినోద్ కుమార్,మైలె వీర సింహ, డి.హేన్లీ,వర్దనపు టీంకు,టి.వెంకటశ్వరావు, దాసరి రాజు,పొలమూరి వెంకటశ్వరావు,కలిగితి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు గంటలలో అదృశ్యమైన బాలుడిని కనిపెట్టిన పెంటపాడు పోలీసులు





పెంటపాడు, మేజర్ న్యూస్:బీ అర్ధ రాత్రి సమయంలో తప్పిపోయిన బాలుడి మిస్సింగ్ కేసును మూడు గంటల వ్యవధిలో ఛేదించిన పోలీసులు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా బాలుడ్ని గుర్తించి, క్షేమంగావారి తల్లిదండ్రులకు పెంటపాడు పోలీసులు అప్పగించారు. వివరాల్లోకి వెళితే తిరుపతి పెంటపాడు మండలం రాచర్ల గ్రామానికి చెందిన ఈదరాడ కామేశ్వరరావు తమ చెల్లెలు కనిపించడం లేదని ఫిర్యాదు చేసేందుకు జూలై 25న తెల్లవారుజామున సుమారు 2:30 గంటలకు తన తల్లి, ఇద్దరు మేనల్లుళ్లతో కలిసి పెంటపాడు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న రోడ్డులో కారు పార్క్ చేసి, అందులో 4 సంవత్సరాల మేనల్లుడిని నిద్రపుచ్చి కారును లాక్ చేసి, మిగిలిన వారు ఫిర్యాదు చేయడానికి వెళ్లారు. ఫిర్యాదు అనంతరం తిరిగి కారు వద్దకు రాగా, కారులో బాలుడు కనిపించలేదు. వెంటనే వారు తిరిగి పోలీస్ స్టేషన్‌కు వచ్చి బాలుడు తప్పిపోయినట్లు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు ఆధారంగా పెంటపాడు పోలీసులు క్రైమ్ నెంబర్ 116/2025 కింద బాలుడి మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కేసు సున్నితత్వం తాడేపల్లిగూడెం డిఎస్పి డి.విశ్వనాథ్, పట్టణసిఐ ఆది ప్రసాద్ అధ్వర్యంలో, పెంటపాడు ఎస్సై కె.సిహెచ్.స్వామి వారి సిబ్బందిని ప్రత్యేక బృందా లుగా ఏర్పాటు చేసి, సీసీ కెమెరా పుటేజీల ఆధారంగా విస్తృతంగా గాలించి, కేవలం మూడు గంటల స్వల్ప వ్యవధిలోనే బాలుడిని గుర్తించి సురక్షితంగా ఫిర్యాదికి అప్పగించారు అతితక్కువ సమయంలో కేసునుచేదించినసిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# డా.వై.సునీతకు మెరిటోరియస్ రీసెర్చ్ సైంటిస్ట్ అవార్డు





పెనుమంట్ర,మేజర్ న్యూస్ : మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తకు అవార్డు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 57వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 24వ తేదీన కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూర్ స్వర్ణభారత్ ట్రస్ట్ ఆడిటోరియం లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనపరచిన వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలకు అవార్డులు అందజేశారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరులో సస్య ప్రజనన విభాగంలో సీనియర్ శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డా. వై.సునీత 2011 నుండి వరి సస్య ప్రజననంలో చేసిన విశిష్ట సేవలకు గాను మెరిటోరియస్ రీసెర్చ్ సైంటిస్ట్ అవార్డు ను రాష్ట్ర గవర్నర్, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కులపతి ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అందుకున్నారు. వీరు మారుటేరు(18 రకాలు) బాపట్ల (5 రకాలు) వరి పరిశోధనా స్థానాల నుండి మొత్తం 23 వరి రకాల అభివృద్ధి, విడుదలలో భాగస్వామిగా ఉన్నారు. అదనంగా 1 జన్యు స్టాక్ అభివృద్ధి చేశారు, అనేక జాతీయ అంతర్జాతీయ ప్రఖ్యాత జర్నల్లలో 99 పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు. అంతేకాక 15 మంది పీజీ, పీహెచ్.డి విద్యార్థులకు విజయవంతంగా మార్గనిర్దేశనం చేశారు.అలాగే 7 పరిశోధనా సంస్థలలో జీవిత సభ్యురాలిగా కొనసాగుతున్నారు. అనంతరం ఎ.డి.ఆర్. డా.టి.శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ స్ఫూర్తితో శాస్త్రవేత్తలు,సిబ్బంది మరింత ఉత్సాహంగా కృషి చేసి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరును ఉన్నత స్థితిలో నిలపాలని అన్నారు.

## విద్యార్థులకు భోజనం ప్లేట్లు, గ్లాసులు వితరణ



కైకలూరు,మేజర్ న్యూస్ : కైకలూరు మండలం గోపవరం గ్రామస్తుడు దాసరి శేషగిరిరావు వారి తల్లి కీర్తిశేషులు దాసరి కోటేశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం గ్రామంలో మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో 50 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్స్, గ్లాసులు, స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలో ఉందని అన్ని రంగాల్లో రాణించి దేశం గర్వించే విధంగా గొప్ప మేధావులుగా ఎదిగి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు దానం ప్రసాద్ మాట్లాడుతూ బాల్యం నుంచే క్రమశిక్షణ అలవర్చుకొని పట్టుదల క్రమశిక్షణ అంకిత భావంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే విద్య పట్టుదలతో శ్రమించి అభివృద్ధి బాటలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కురెళ్ల శామ్యూల్,ఉపాధ్యాయులు పల్లెం శాంతి, సిహెచ్ పణి కుమార్ ,దండె.బెనర్జీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లాయర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




తణుకు,మేజర్ న్యూస్ : లాయర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇండియాన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాధర్నా చేశారు. న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని కోరుతూ ఐ.ఏ.ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ధర్నా నిర్వహించినట్లు ఐ.ఏ.ఎల్ నాయకులు ఏలూరి అశోక్ కుమార్ చెప్పారు. ప్రస్తుతం ఉన్న వెల్ఫేర్ ఫండ్‌ను 10 లక్షలకు పెంచాలని కోరారు. అర్హులైన న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. జూనియర్ లాయర్లకు లా నేస్తం ద్వారా 10వేల రూపాయిలు ఇవ్వాలని కోరారు. మహిళా న్యాయవాదులకు విశ్రాంతి గదులు నిర్మించాలని కోరారు. హైకోర్టు బెంచ్ విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని డిమాడ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఐ.ఏ.ఎల్ రాష్ట్ర నాయకులు,తణుకు బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



నూజివీడు,మేజర్ న్యూస్ : రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు.ఈ ఘటన నూజివీడు రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా మృతుడి వివరాలు లభించలేదు. మృతుడు 5.5 అడుగులు నల్లటి జుట్టు అద్దచారాలు గల పొట్టి చేతుల టీ షర్ట్ నీలం రంగు జీన్స్ ధరించి ఉన్నాడు. వివరాలు తెలిసినవారు రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎమ్మెస్ ఎన్ ప్రసాద్ 99899109912 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజనాస్పత్రికి తరలించారు.

## రక్తదానం చేసిన డిగ్రీ విద్యార్థులు



కైకలూరు,మేజర్ న్యూస్ : స్థానిక వై.వి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తల సేమియా వ్యాధిగ్రస్తులు కొరకు రక్తదాన శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ వై శ్రీలత ప్రారంభించారు. ఏలూరు రెడ్ క్రాస్ సొసైటీ ,కళాశాల యూత్ రెడ్ క్రాస్ అసోసియేషన్ ఎన్ఎస్ఎస్ విభాగం ,రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు కళాశాల అధ్యాప కులు, యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ ఎం హరి ప్రసాద్ తెలియ జేశారు. ఈ శిబిరంలో దాదాపు 50 మంది డిగ్రీ చదువుతున్న విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ తరపున కెవి రమణ మానవత సంస్థ సభ్యులు పి వేణుగోపాలకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ అడపా కేదరి, కే రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ఎం హరి ప్రసాద్ ని, ఇతర సిబ్బందిని ప్రిన్సిపాల్ శ్రీలత అభినందించారు.

## జిల్లా జైలును సందర్శించిన న్యాయ సేవాధికారి రత్న ప్రసాద్





ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ ఏలూరు ఒకటవ పట్టణంలోని జిల్లా కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి నెలలో జరిగే తనిఖీలలో భాగముగా శుక్రవారం ఈ కారాగారాన్ని సందర్శించామని,కారాగారంలోని ఖైదీలకు అందిస్తున్న సదుపాయాలు పరిశీలించడం, ఖైదీల కేసుల వివరాలు,వారి కేసులను వాదించే న్యాయవాదుల వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఆర్థికంగా వెనుకబడి,న్యాయవాదిని ఏర్పాటు చేసుకోలేని ఖైదీలకు ఉచిత న్యాయవాదిని నియమించి వారి కేసులను వాదించటం జరుగుతుందని, అలాగే వారి కుటుంబ సభ్యులకు సమస్యలు ఏమైనా ఎదురైన వారికి ఉచిత న్యాయ సహాయము అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కారాగార పర్యవేక్షకులు సి.హెచ్.ఆర్.వి స్వామి, జైలర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి శ్రావణమాసం సారె బహుకరణ





ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక కొత్తపేట 12 పంపులు సెంటర్ నందు కొలివేవున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారిణి,ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శ్రావణమాసం ప్రారంభం మొదట శుక్రవారం శుభ సందర్భంగా అమ్మవారికి 108 మంది మహిళా భక్తులచే 58 రకాల సారె బహుకరణ సమర్పించి ప్రత్యేక పూజలను జరిపించుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కందుకూరి రాజా సాయి రామ్ చరణ్ ఆలయానికి విచ్చేసిన భక్తులచే గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ,ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తుల పాల్గొని పుట్టింటి నుండి తీసుకొచ్చిన చక్కెర పొంగలి, పులిహోర, చలివిడి, వడపప్పు, పానకం, పసుపు, కుంకుమ, గాజులు, చీర, జాకెట్,పువ్వులు,అరటి పళ్ళు గెల,కొబ్బరి బొండాలు, స్వీట్స్, ఫ్రూట్స్ సారితో నగర పురవీధులలో మంగళ వాయిద్యాలతో అమ్మవారి నామస్మరణ, సంకీర్తనలతో పాదయాత్రగా ఆలయానికి విచ్చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.మహిళా భక్తులచే అనేక రకాల పువ్వులతో అమ్మవారిని,ఆలయాన్ని అలంకరించగా అమ్మవారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి దర్శనం ఇచ్చారు.

# మమతా హాస్పిటల్స్ సేవలు అభినందనీయం





**- శాసనసభ్యులు చిర్రి బాలరాజు వెల్లడి**
**- వైద్య శిబిరం ఏర్పాటు చేసిన అంబేద్కర్ యూత్ సభ్యులకు అభినందనలు**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్** అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం మమతా హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం, హెూప్స్ మినిస్ట్రీస్ వారిచే మహిళలకు కుట్టు మిషన్లను రాయితీపై అందించడం అభినందనీయమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కొనియాడారు. శుక్రవారం జీలుగుమిల్లిలోని గడ్డమణుగు రవికుమార్ వ్యవసాయ క్షేత్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం మమత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వైద్యులతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బాలరాజు మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో మమత హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. జీలుగుమిల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు చేసేందుకు కృషిచేసిన అంబేద్కర్ యూత్ సభ్యులను ఆయన అభినందించారు.సబ్సిడీపై కుట్టు మిషన్ల పంపిణీ: హెూప్స్ మినిస్ట్రీస్ చైర్ పర్సన్ గద్దం సామ్యూల్ జాషువా మహిళలకు రాయితీపై కుట్టు మిషన్లు అందజేయడంపై శాసనసభ్యులు బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్న హెూప్స్ మినిస్ట్రీస్ సేవలు అభినందనీయమని కొనియాడారు. అంతేకాకుండా తాగునీటి విద్యుత్ మోటార్ సౌకర్యం లేని గ్రామాలకు హెూప్స్ మినిస్ట్రీస్ విద్యుత్ మోటార్ సౌకర్యం కల్పిస్తు దాహార్తిని తీరుస్తున్నట్లు గుర్తు చేశారు. ముందుగా గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్‌తో కలిసి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ధారా మనోజ్, యూత్ లీడర్. తలారి సతీష్,గ్రామ పెద్ద బొంతు వెంకటేశ్వరరావు సభ్యులు చేబత్తిన అరుణ్ కుమార్ మానుకొండ మాధవ్ గద్దం జనార్ధన్ మద్రి రాజేష్, బొంతు రామకృష్ణ, గారపాటి శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు చాట్రాతి ప్రసాద్,కొండపల్లి దుర్గాప్రసాద్,ఎంపీటీసీనాలి శ్రీనివాస్,జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, నాయకులు, గుడెల్లి లక్ష్మీనారాయణ, చిర్రి శ్రీనివాస్, పద్దం వెంకటకృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలల,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**- వైఎస్ఆర్టిపి రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి,కార్యదర్శి సుధీర్**



**మంగళగిరి /ఏలూరు,మేజర్ న్యూస్ :** మంగళగిరి లో శుక్రవారం జరిగిన ఉన్న స్థాయి విద్యాశాఖ అధికారులు , విద్యాశాఖ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఉన్నత స్థాయిసమావేశంలో ఏపీ వైఎస్ఆర్టిపి రాష్ట్ర అధ్యక్షులు పి.అశోక్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్య దర్శి గెద్దం సుధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు ఉపాధ్యాయ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా ఈ యేడాది బదిలీలు జరిగినప్పటికీ వారిని ఇంకా రిలీవ్ చేయ నందున చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, అలాగే చాలా చోట్ల ఉపాధ్యాయుల విద్యార్థులను నిష్పత్తి సరిగాలేదని విద్యార్థులున్నచోట ఉపాధ్యాయులు లేని పరిస్థితి,ఉపాధ్యాయులు ఉన్నచోట విద్యార్థులు లేని పరిస్థితిని వారు వివరించారు. ఇందుకు ఉదాహరణగా పలు పాఠశాలను వారు ఉటకాయించారు, ప్రకాశం దీర్ఘకాలికంగా ఒకే ఒకే చోట పనిచేస్తున్న ఎంఈఓ లను బదిలీ చేయాలని ,స్పెషల్ ఎద్యు కేషన్ స్కూల్ అసిస్టెంట్ పోస్టు, ఎస్.జి.టి .పోస్టను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని,బదిలీ అయిన ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు రావటం లేదని సమస్యను పరిష్కరించాలని,బోధనేతరకార్యక్రమాల నుంచి ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించాలని ,తదితర ప్రధాన సమస్యలను ప్రస్తావించారు. ఈ సమావేశంలో ఏపీ వైఎస్ఆర్టిపి రాష్ట్ర అధ్యక్షులుపి. అశోక్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్య దర్శి గెద్దం సుధీర్ పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీలో శక్తి యాప్, మహిళా భద్రతపై అవగాహన




**- టి.నరసాపురం ఎస్ఐ జయబాబు**

**టీ.నరసాపురం,మేజర్ న్యూస్ :** మహిళల భద్రత, శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాలపై జాగ్రత్తలు రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కల్పించేందుకు టీ.నరసాపురం మండలం జగ్గవరం గ్రామములో హై స్కూల్ లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ఐ జయ బాబు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై పోలవరం డీఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో జీలుగుమిల్లి ఇన్‌స్పెక్టర్ బి.వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో టీ.నరసాపురం ఎస్ఐ జయబాబు నేతృత్వంలో నిర్వహించబడింది. శక్తి యాప్ మహిళలు అత్యవసర సమయంలో పోలీసుల సహాయం పొందేందుకు శక్తి యాప్ ఎంతో ఉపయోగకరమని,అందరూ తప్పనిసరిగా తమ ఫోన్లలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.మహిళా భద్రతపై ఇంటర్నెట్, మోడరన్ కమ్యూనికేషన్ వేదికల వాడకంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిపై చట్టబద్ధమైన పరిష్కార మార్గాలు వివరించారు. సైబర్ నేరాలపై హెచ్చరికలు సోషల్ మీడియా మోసాలు, ఫేక్ అకౌంట్లు, డేటా షేరింగ్ వల్ల ఎదురయ్యే ప్రమాదాలు గురించి విద్యార్థులకు వివరించి, డిజిటల్ భద్రత పాటించాల్సిన విధానాలను వివరించారు.రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నా, హెల్మెట్, సీటు బెల్ట్ వాడకాన్ని అలవాటు చేసుకోవాలి. యువత ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే వారి భవిష్యత్తు ప్రమాదంలో పడవచ్చని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగ్గవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని శక్తి యాప్ ను ద్వారా మహిళల,బాలికల భద్రత పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లుగా ఎస్ఐ జయ బాబు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** మానవత దృక్పథంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. శుక్రవారం బర్రింకలపాడు లోని క్యాంపు కార్యాలయంలో కొయ్యలగూడెం మండలానికి చెందిన లబ్ధిదారులు కొనకల్ల వెంకటేశ్వర్లు, చుక్కల శ్యాం సుధాకర్, పటాన్ ఫాతి మునిషా బేగం కి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా స్థాయి వైద్యం అందించేందుకు సీఎంఆర్ ఎఫ్ పథకం ఒక అమూల్యమైన ఆశాజ్యోతి అన్నారు. అవసరమైతే ఎవరికి వైద్యం కోసం అయినా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పౌరుడికి ఇది అందుబాటులో ఉండేలా నిరంతరం కృషి చేస్తున్నాం" అని తెలిపారు. ఇందులో పాల్గొన్న లబ్ధిదారులు తమ అభినందనలు తెలియజేస్తూ ఈ సహాయం తమకు అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడిందని శాసనసభ్యులు బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణం రాజు, జిల్లా కలెక్టర్ నాగరాణి**





**ఆకివీడు, మేజర్ న్యూస్:** రోగులకు సౌకర్యవంతమైన వాతావరణంలో మెరుగైన వైద్యం అందించాలని, ఆకివీడు పిహెచ్ సి కి ఇంకా అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ ఉప భాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఆకివీడు మండలం ఆకివీడు గ్రామంలో శుక్రవారం దయాలసిస్ సెంటర్ ను పరిశీలించిన రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఆకివీడు దయాలసిస్ సెంటర్ కు మరో 10 రోజుల్లో ఎన్టీఆర్ వైద్యసేవ వర్తించేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఇంకా పేషెంట్లు ఎక్కువైనట్లయితే మరిన్ని గదులను నిర్మించి మరిన్ని వసతులు కల్పన చేయడానికి కృషి చేస్తున్నట్లు వారన్నారు. హాస్పిటల్ ఆవరణంలో మంచి మొక్కలను నాటి. ప్రశాంతమైన వాతావరణం ఉండేలా తగు చర్య చేపట్టాలని వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మోటుపల్లి రామ వరప్రసాద్,డిసి హెచ్ ఎస్ పి సూర్యనారాయణ, హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ డి భువన, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ బిలాల్, హాస్పిటల్ డాక్టర్ సిహెచ్ ఆదిలక్ష్మి, డాక్టర్ గణేష్, ఇతర వైద్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ వ్యాన్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు : ఇద్దరు డ్రైవర్లకు స్వల్ప గాయాలు





**ఏలూరు,మేజర్‌న్యూస్:** జాతీయ రహదారిలోని దుగ్గిరాల సమీపంలో ముందు ఉల్లిపాయల లోడుతో వెళ్తున్న మినీ వ్యాన్‌ను వెనుక నుండి ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డు ప్రక్కనే ఉన్న కాలువలోకి దూసుకుపోయింది. మినీ వ్యాన్ బోల్తా పడింది దీంతోఆర్టీసీ డ్రైవర్‌కు, వాన్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులను త్రీ టౌన్ ఎస్ఐ రాంబాబు, హైవే మొబైల్ పోలీసులు అత్యవసర ద్వారం గుండా తీశారు. హైవే మొబైల్ సేఫ్టీ సిబ్బంది ఏలూరు త్రీ టౌన్ ఎస్ఐ రాంబాబు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

# చించినాడ వశిష్ట గోదావరి వంతెనకు మరమ్మతులు





వాహన రాకపోకలపై ఆంక్షలు విధించిన అధికారులు

**యలమంచిలి,మేజర్ న్యూస్:** మండలంలోని చించినాడ గోదావరి నదిపై నిర్మించిన వంతెనకు మరమ్మతులు కారణంగా వాహన రాకపోకలపై సంబంధిత అధికారులు తాత్కాలికంగా ఆంక్షలు విధించారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడనుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దిండి మీదుగా జాతీయ రహదారి (216 )వెంబడి వశిష్ట గోదావరి నదిపై 1991 నుంచి 2001 వరకు తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలను కలుపుతూ వంతెన నిర్మించారు.అప్పట్లో లార్సన్ అండ్ టు బ్రో (ఎల్ అండ్ టి) కంపెనీ వారు ఈ వంతెనను నిర్మించారు. ఈ వంతెనను నిర్మించి దాదాపు శతాబ్ద కాలం పై బడటంతో వంతెనకు మరమ్మతులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ వంతెన పై గతంలో భారీ వాహనాలు ప్రయాణిస్తే వంతెన ఊగేదని స్థానికులు చెబుతున్నారు. హైడ్రాలిక్ సిస్టం ద్వారా నిర్మితమైన ఈ వంతెనకు కింది భాగంలో స్టీల్ ప్లేట్లు స్ప్రింగ్ లాంటివి ఏర్పాటు చేసేందుకు మరమ్మతులు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఈ పనులన్నీ పూర్తి అయ్యేసరికి సుమారు మూడు నెలలు పడుతుందన్నారు. 9 అడుగులు ఎత్తు ఉండే వాహనాలు ఆటోలు కార్లు, ట్రాక్టర్లకు మాత్రమే రాకపోకలు సాగుతున్నాయి. ఇక పెద్ద వాహనాలు లారీలు,ఆర్టీసీ బస్సులు,9 అడుగులు దాటి ఎత్తుగా ఉండే ఇతర ట్రాన్స్పోర్ట్ వాహనాలు తిరిగేందుకు అవకాశం లేకుండా సంబంధిత అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. వంతెన పై తాత్కాలికంగా రాకపోకలు నిలుపుదల చేయడంతో కేవలం 30 కిలోమీటర్ల వేగంతో మాత్రమే తేలికపాటి వాహనాలకు అనుమతి ఇచ్చినట్లు అధికారులు చెప్పారు. మరమ్మతులు కారణంగా ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లేందుకు అధికారులు ఆజ్ఞలు జారీ చేశారు.

# విద్యుత్తు సిజిఆర్ ఎఫ్ సద్వినియోగం చేసుకోండి

**– విశ్రాంతి జిల్లా న్యాయమూర్తి డాక్టర్ బి.సత్యనారాయణ పిలుపు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానమును విద్యుత్ వినియోగదారులు వినియోగించు కోవాలని సీజీఆర్ఎఫ్. చైర్ పర్సన్ (విశ్రాంతి జిల్లా న్యాయమూర్తి) డాక్టర్ బి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం జీలుగుమిల్లిలోనే విద్యుత్తు ఉప కేంద్రం వద్ద విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసి విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ డాక్టర్ బి సత్యనారాయణ మాట్లాడుతూ స్థానికంగా విద్యుత్ సమస్యలు ఉన్నప్పుడు సంబంధిత శాఖ అధికారులు స్పందించని పక్షంలో సీజీఆర్ఎఫ్ న్యాయస్థానానికి ఫోన్ ద్వారా, వాట్సాప్, ఈమెయిల్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సమాచారం ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

అలా స్వీకరించిన ఫిర్యాదును న్యాయస్థానంలో 60 రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. న్యాయస్థానం ఆదేశించిన సమస్యలపై సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోతే విద్యుత్ శాఖ అధికారుల నుంచి పరిహారం వినియోగదారుడికి చెల్లించేందుకు ఉత్తర్వులు ఇవ్వడంతోపాటు పంపిణీ పరిధిలో 11 జిల్లాల్లో న్యాయస్థానం పని చేస్తుందని,ఆయా జిల్లాల్లో తాము ఈ ఏడాదిలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదికలలో 710 కేసులు నమోదు కాగా వాటిలో 111 కేసులకు రూ.14, 59,950 లక్షలు విద్యుత్ శాఖ అధికారుల నుంచి విద్యుత్ వినియోగదారులకు నష్టపరిహారంగా చెల్లించినట్లు తెలిపారు. జీలుగుమిల్లిలో ఏర్పాటుచేసిన పరిష్కార వేదికలో 8 మంది ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ఎఫ్ సభ్యులు ఎస్ సుబ్బారావు,ఎస్ రాజబాబు,ఎన్ మురళీకృష్ణ, జంగారెడ్డి గూడెం ఏడిఈ. కె రమేష్ బాబు,జీలుగుమిల్లి ఏఈ కె నాగశేషుడు, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ర్యాంపు పథకం అమలుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**– సూక్ష్మ, చిన్న ,మధ్య తరహా**
**పరిశ్రమల స్థాయిని పెంచేందుకు దోహదం**



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని శుక్రవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై జిల్లా పరిశ్రమల అధికారి తీసుకున్న చర్యలను నివేదించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ర్యాంపు పథకం అనేది సూక్ష్మ, చిన్న ,మధ్య తరహా పరిశ్రమల మెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ముఖ్య ఉద్దేశం ఎంఎస్ఎంఈల స్థాయిని పెంచడం అన్నారు.జిల్లాలో ఈ పథకం అమలుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు.ఉద్యమ్ నమోదు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఆన్లైన్ ఆధారిత విధానం అన్నారు. ఉద్యమ్ వర్క్ షాప్ ద్వారా ఉద్యమ్ నమోదుపై అవగాహన కల్పించడం,ఎం ఎస్ ఎం ఇ ల ప్రయోజనాలు వివరించాలన్నారు.వర్క్ షాప్‌లు ఉపయోగకరంగా,ఫలప్రదంగా నిర్వహించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు జిల్లాలో సెప్టెంబర్ నెలాఖరు నాటికి 28 ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్ షాప్ లు, 22 ఎంటర్ప్రెనేర్ షిప్ ,స్కిల్ డెవలప్మెంట్ వర్క్ షాపులు నిర్వహించాలన్నారు.జులై 3వ తేదీ నుండి ఇప్పటివరకు వివిధ శాఖల అనుమతుల కోసం 193 దరఖాస్తులు రాగా 185 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని,మరో 8 దరఖాస్తులు పరిష్కరించవలసి ఉందన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ప్రోత్సాహం ఎంఎస్ ఎం ఈ వివిధ రాయితీ పాలసీ కింద 15 యూనిట్లకు 2 కోట్ల రూపాయలు మంజూరుకు అనుమతించడం జరిగిందన్నారు. పిఎంఈజిపి పథకం 2025 – 26 కింద యూనిట్ల స్థాపనకు 11 దరఖాస్తులను బ్యాంకులకు పంపడం జరిగిందని,73 యూనిట్లు స్థాపించడం జరిగిందని, మిగిలినవి కూడా త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ వ్యవస్థను గాలికి వదిలేసిన పోలీసులు

**– వైసీపీ నాయకులు సిపిబీవీ రావు వెల్లడి**



**కైకలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక వైసిపి నాయకులు సిపి బీవీ రావు ఆయన కార్యాల యంలో మాట్లా డుతూ జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి నానిని దెందులూరులో పోలీసుల అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ రాష్ట్రం లో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది అని పోలీసులు ఎమ్మెల్యే చింతమనేని అనుచరులు లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో కూడా చెప్పకపోవడం దీనికి నిదర్శనం అని అన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధంగా పాలన జరగట్లేదు.రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది అని అంబెడ్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు.ప్రజలకు రక్షక భటులుగా ఉండాల్సిన పోలీసులు రక్షణ వ్యవస్థ గాలికి వదిలి తెలుగుదేశం కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారు.బాధితుల మీద కేసులు, నిందితులకు వత్తాసు ఇది రాష్ట్రంలో రక్షణ వ్యవస్థ అన్నారు.రాబోయేది వైసీపీ ప్రభుత్వం అని భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని పోలీసులు, కూటమి నాయకులు వ్యవహరించాలి అని హెచ్చరించారు. నానికి తమ మద్దతు, సంఘీభావం తెలియచేసారు.

## వైసిపి ఎంపీటీసీలకు సన్మానం



**యలమంచిలి,మేజర్ న్యూస్:** ఇటీవల యలమంచిలి స్థానిక ఉమా నరసింహ స్వామి కళ్యాణ మండపంలో బాబు షూటి మాసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు సమక్షంలో మండల అధ్యక్షులు స్టాలిన్,ఎంపీటీసీ సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ యలమంచిలి ఎంపీపీ ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఎంపీపీ పదవిని కైవసం చేసుకున్నందుకు దానికి కృషి చేసిన మండల అధ్యక్షులు ఉచ్చల స్టాలిన్ బాబును,ఎంపీటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## విద్య అనేది వజ్రాయుధం : కనుమూరి భరత్ వర్మ



**ఉండి,మేజర్ న్యూస్ :** విద్య అనేది ప్రతి ఒక్కరికి వజ్రాయుధం లాంటిదని విద్యలో జయించినవాడు ప్రపంచాన్నే జయించగలరని నేటి విద్యార్థులే రేపటి పౌరులని ఆంధ్రప్రదేశ్ ఉప సభాపతి ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు తనయుడు కనుమూరి భరత్ వర్మ అన్నారు. ఉండి మండలం ఉండి జడ్పీ హై స్కూల్ పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భరత్ వర్మ మాట్లాడుతూ నాన్న పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని పుష్పగుచ్చాలు సాల్వలు పూలదండలు ఏమి తీసుకు రావద్దని వచ్చిన ప్రతి ఒక్కరు ఎవరికీ తోచినవి వారు నోట్ బుక్స్ తీసుకురావాలని సూచించడంతో ఉండి నియోజకవర్గ నాయకులు అభిమానులు నోట్ బుక్స్ తీసుకొచ్చారని వాటిని ఉండి నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించడం జరిగింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కళ్లేపల్లి సతీష్ రాజు,జనసేన మండల పార్టీ అధ్యక్షులు యాదవల్లి వెంకటేశ్వరరావు, డి సి వైస్ చైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు, క్లస్టర్ ఇంచార్జ్ గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు కాగిత బుజ్జి, కాగిత మహంకాళి,యూనిట్ ఇంచార్జ్ కర్రి శ్రీనివాసరావు, మజ్జి కృష్ణ ప్రసాద్, కరిమేరక సత్తిపండు, అడపా గణేష్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.